ఎడిటొరియల్ డైరెక్టర్: విద్యాసాగర్ కాసోజు, సాగర్ బిజిలి

www.vasthavadarpanam.com

# వాస్తవ దర్పణం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: మహమ్మద్ జక్రియా

బుధవారం 01.04.2026

https://epaper.vasthavadarpanam.com



WANTED

జిల్లాల వారీగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వాస్తవ దర్పణం దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,మండల రిపోర్టర్లును ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

93 91 92 61 19


# అప్పుల ఊబిలో రాష్ట్రం

- రోజువారీ ఖర్చుల కోసం ఆర్బీఐ దగ్గర చేయి చాచాల్సిన దుస్థితి తీసుకువచ్చంది
- కాగ్ నివేదిక తో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న ఆర్థిక విధ్వంసం బట్టబయలైంది
- ఇంతటి ఆర్థిక సంక్షోభంలో కూడా మిగులు బడ్జెట్ అని చెప్పకోవటం ప్రజలను మోసగించటమే
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



వాస్తవదర్పణం, హైదరాబాద్, మార్చి, 31:

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రోజువారీ ఖర్చులకు ఆర్బీఐ దగ్గర చేయి చాచాల్సిన దుస్థితిలోకి రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేసిందన్నారు. కాగ్ 202425 నివేదికలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెల్లడించిన అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు "సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం" అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఖర్చులకు కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద చేయి చాచాల్సిన పరిస్థితి తెచ్చారని మండిపడ్డారు. 202425 ఆర్థిక సంవత్సరంలో రెండు రోజులు మినహా మిగతా అన్ని రోజులు ఆర్బీఐ నుంచి చేబదులుగా డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని నెట్టుకురావడం సిగ్గుచేటని అన్నారు. ఏడాది కాలంలో రూ.1.30 లక్షల కోట్లు చేబదులు అప్పులు తెచ్చి సర్కారును నడిపించటమంటే కచ్చితంగా అది చేతకాని తనమేనని విమర్శించారు. తెచ్చిన అప్పుల్లో మరో 6 వేల కోట్లు ఆర్థిక సంవత్సరం ముగిసినా చెల్లించలేదనే విషయాన్ని కాగ్ బట్టబయలు చేసిందన్నారు. నెలకు రూ. 12 వేల కోట్ల సొంత ఆదాయం

మిగతా 2

## పార్టీ ఏర్పాటుపై రేపటి నుంచి కవిత సమాలోచనలు

- బుధవారం నుంచి శుక్రవారం వరకు వరుస సమావేశాలు

2



## ప్రజాస్వామ్య పద్ధతిలో మూసి పునర్జీవనం

- 15 రోజులపాటు ప్రజల అభిప్రాయాలను ఆన్‌లైన్ లో నమోదు చేసుకుంటాం
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ అవుతుంది
- అధికారులకు 24/7 మూసి సబ్ కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వాస్తవదర్పణం, హైదరాబాద్

మూసి పునర్జీవనం పనులు ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతాయని డిప్యూటీ సీఎం, మూసి క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి, మూసి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యుడు పొన్నం ప్రభాకర్ తో కలిసి మూసి పునర్జీవనం పనుల ప్రగతిపై సవివరంగా అధికారులతో చర్చించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు

మిగతా 2



## నగరం నలువైపులా హైడ్రా ఆపరేషన్స్

- 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటను కాపాడిన హైడ్రా
- పార్కులు, రహదారుల ఆక్రమణలు తొలగింపు

వాస్తవదర్పణం, హైదరాబాద్

నగరం నలువైపులా మంగళవారం హైడ్రా ఆపరేషన్లు నిర్వహించింది. భారీయెత్తున ఆక్రమణలు తొలగించింది. ఐటీ కారిడార్‌కు చేరువలో మంచి రేవుల వద్ద ఉన్న 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటను కాపాడింది. అలాగే ఘట్‌కేసర్ మండలంలోని అవుషాపూర్‌లో 1440 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. దుండిగల్-గండిమైసమ్మ మండలం బౌరంపేట గ్రామ పరిధిలో గండిమైసమ్మ-మియాపూర్ రహదారిపై అక్రమంగా నిర్మించిన షెడ్లను హైడ్రా తొలగించింది. ఇలా నగరంలో పలు చోట్ల ఆక్రమణలను మంగళవారం హైడ్రా తొలగించగా.. స్థానికుల నుంచి హర్షం వ్యక్తమైంది.

**8.24 ఎకరాల నాగిరెడ్డికుంటను కాపాడిన హైడ్రా**
రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం

మిగతా 2

## అసెంబ్లీ సమావేశాలు దిశా నిర్దేశం లేకుండా ముగింపు

- 19 సమస్యలపై నోటీసులు ఇచ్చినా ఒక్క అంశాన్నీ చర్చించలేదు
- ప్రతిపక్షాలకు సమాధానం ఇవ్వకుండా సీఎం అనుచిత వ్యాఖ్యలు
- డిఫెన్స్‌లో పడితే ఎదురు దాడి తప్ప ఏమీ చేయని అధికార పక్షం
- మాజీ మంత్రి హరీష్ రావు

వాస్తవదర్పణం, హైదరాబాద్:

అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం తూతూ మంత్రంగా నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చకు దూరంగా పారిపోయిందని, ఆరు గ్యారెంటీల అమలుపై స్పష్టత ఇవ్వడంలో విఫలమైందని మాజీ మంత్రి , బీ ఆర్ ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా

మిగతా 2






## లేక్ వ్యూ పార్క్‌లో మహనీయుల విగ్రహాలు

- విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు

వాస్తవదర్పణం, హైదరాబాద్:

ఏప్రిల్ 11, 2026న నిర్వహించనున్న మహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, పీవీఎన్ఆర్ మార్గ్‌లోని లేక్ వ్యూ పార్క్‌లో ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే మరియు *సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాట్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖ బీసీ నాయకులు మంగళవారం సమగ్రంగా

మిగతా 2




## 'రెసొనాన్స్' లెక్కెంత?

- లెక్కకు మించి ఇంటర్ కాలేజీల నిర్వహణలో
- ఒకే కాలేజీకి అనుమతి... అనధికారికంగా లెక్కలేనన్ని కాలేజీలు
- మొద్దునిద్రలో ఇంటర్మీడియట్ అధికారులు
- ఐఐటీ, జేఈఈ, నీట్ పేరిట రూ.లక్షల్లో ఫీజులు వసూళ్లు
- అత్తాపూర్ రెసోనాన్స్ దోపిడిపై ఫిర్యాదులు, విమర్శలు

పాఠశాల విద్యలోనే కాదూ... ఇంటర్ విద్యలోనూ రెసోనాన్స్ అక్రమపర్వం జోరుగా సాగుతున్నది. లేనిది ఉన్నట్టు నమ్మిస్తూ అమాయక తల్లిదండ్రుల ఆశలను రెసోనాన్స్ సొమ్ము చేసుకుంటోంది. ఒక కాలేజీకి మాత్రమే అనుమతి తీసుకున్న ఈ యాజమాన్యం అదే అనుమతిలో ఇతర ప్రాంతాల్లోనూ ఇంటర్ కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమవుతున్నది. ఇంటర్ బోర్డు అధికారులను మచ్చిక చేసుకున్న ఆ యాజమాన్యం అడ్డూ అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నది.

3



# ప్రజాస్వామ్య పద్ధతిలో మూసి పునర్జీవనం

మొదటిపేజీ తరువాయి

ఆన్ లైన్ లో musrirdc@gmail.com మెయిల్ ఐడి ద్వారా మూసి పునర్జీవనం పై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటిని అధికారులతో కూర్చొని విశ్లేషణ చేసి అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సంప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసి నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు march 28న శంకుస్థాపన జరిగింది ఆ రోజు నుంచి మూసి ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసి పునరావాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలి, మీ జీవితాల్లో ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న మూసి సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రంజన్, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి. ఇవి. నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి , అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మన చౌదరి, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలో రాష్ట్రం

మొదటిపేజీ తరువాయి

ఉన్న తెలంగాణలో రోజువారీ కనీస అవసరాల కోసం రూ. 1.38 కోట్ల బ్యాలెన్స్ కూడా మెయింటెన్ చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు.

**సంపద పెంచటంలో విఫలం**

ఎన్నికలకు ముందు సంపద పెంచుతాం.. పేదలకు పంచుతామని కాంగ్రెస్ నాయకులు పెద్ద, పెద్ద మాటలు చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద పెంచటం మాట అటుంచితే కేవలం అప్పులతోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికే అడ్డగోలుగా రూ. 8.65 లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై దాదాపు రూ. 9 లక్షల అప్పు భారాన్ని మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి ఆర్థిక సంక్షోభంలో కూడా ఇంకా "మిగులు బడ్జెట్" అని చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలను పచ్చి దగా చేస్తున్నారంటూ మండిపడ్డారు. కాగ్ నివేదికతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక విధ్వంసం బట్టబయలైందన్నారు. ఇకనైనా ప్రచార ఆర్భాటాలు బంద్ చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**అకాల వర్షా లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

అకాల వర్షాలు రైతులను ఆగం చేశాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల్లో అకాల వర్షాల కారణంగా చేతికొచ్చే దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. వందలాది ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న, మామిడి కాయలు నేలరాలాయని తెలిపారు. నువ్వులు, పసుపు, వరి పంటలకు తీరని నష్టం జరిగిందన్నారు. అకాల వర్షాల కారణంగా రైతుల కష్టం అంతా నేల పాలైందని విచారం వ్యక్తం చేశారు. సోమవారం అర్ధరాత్రి, మంగళవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పార్టీ ఏర్పాటుపై రేపటి నుంచి

# కవిత సమాలోచనలు

రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తెలంగాణ జాగృతి క్యాడర్ తో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమాలోచనలు జరుపనున్నారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు వరుసగా ఉమ్మడి జిల్లాల వారీగా నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరుపనున్నారు. పార్టీ ఏర్పాటు కోసం వివిధ వర్గాల ప్రజల సమస్యలు, వాటికి పరిష్కారాలు, తెలంగాణ రాష్ట్ర స్వయం సమృద్ధి కోసం రూపొందించాల్సిన బ్లూ ప్రింట్ పై 50 కమిటీలు ఏర్పాటు చేసి స్టడీ చేసిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పుడు క్యాడర్ నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. జాగృతి నాయకులు, కార్యకర్తలతో కవిత సమావేశాల షెడ్యూల్ ను మంగళవారం జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి విడుదల చేశారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు సమావేశాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ, బుధవారం రోజున హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు. గురువారం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలు, శుక్రవారం నల్గొండ మహబూబ్నగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారని తెలిపారు.

# అసెంబ్లీ సమావేశాలు దిశా నిర్దేశం లేకుండా ముగింపు

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శాసనసభ సమావేశాలు ఎలాంటి దిశానిర్దేశం లేకుండా తూతూ మంత్రంగా ముగిశాయని, రాష్ట్ర ప్రజలు ఆరు గ్యారెంటీలపై స్పష్టత వస్తుందని ఆశించినా ప్రభుత్వం తీవ్ర నిరాశ కలిగించిందని ఆయన అన్నారు. బడ్జెట్, బిల్లులు పాస్ చేసుకోవడం వంటి రాజ్యాంగ పరమైన అవసరాల కోసమే సభను నడిపారని, కానీ ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న 19 ముఖ్య సమస్యలపై షార్ట్ డిస్కషన్ కోసం బీఆర్ఎస్ నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఒక్క అంశాన్నీ చర్చకు అనుమతించలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెప్పుకునేలా ఒక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కూడా లేదని, సభా సాంప్రదాయాలు, నియమ నిబంధనలు పూర్తిగా విస్మరించబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా అనుచిత భాష వాడారని, ఆయన ప్రవర్తన సభానాయకుడి హోదాకు తగినది కాదని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం ఎప్పుడైనా డిఫెన్స్‌లో పడితే ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేయడం, గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరేదీ చేయడం లేదని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నించడం ప్రతిపక్ష బాధ్యత అని, ఆ బాధ్యతను బీఆర్ఎస్ నిర్వర్తిస్తుండగా కాంగ్రెస్ తట్టుకోలేకపోతుందని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తివేసి ప్రతిపక్షాల ప్రశ్నలను అడ్డుకున్నారని, అనేక రోజుల పాటు సభ సమయానికి ప్రారంభం కాలేదని తెలిపారు. సభ నిర్వహణలో సమయపాలన లేకుండా వ్యవహరించారని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి సభను నిలిపివేసిన ఘటనలను ప్రస్తావించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి వస్తున్నారనే కారణంతో నాలుగు గంటల టీ బ్రేక్ ఇవ్వడం, ఆర్థిక మంత్రి సిద్ధం కావాలనే కారణంతో మూడు గంటలు సభను ఆపడం వంటి ఘటనలు సభ గౌరవాన్ని తగ్గించాయని విమర్శించారు. కావాలనే రాత్రి ఆలస్యంగా సభ నడిపి సభ్యుల హాజరు తగ్గించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

కేరళ ఎన్నికల ప్రచారం కోసం అసెంబ్లీని ముందుగానే ముగించారని, తెలంగాణ ప్రజల కంటే కాంగ్రెస్‌కు ఇతర రాష్ట్రాల ఎన్నికలు ముఖ్యమా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని ఆధారాలతో బయటపెడితే దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి, ప్రతిపక్షం లేకుండా బిల్లులు ఆమోదించారని అన్నారు. హేట్ స్పీచ్ బిల్లును చర్చ లేకుండా చివరి రోజు ఆమోదించారని, పద్దులను గిలెటిన్ చేసి పారిపోయారని విమర్శించారు.

బడ్జెట్‌పై మాట్లాడుతూ, ఇది పూర్తిగా డొల్ల బడ్జెట్ అని, అందుకే నిరసనగా చింపాల్సి వచ్చిందని తెలిపారు. ఇది వ్యక్తిగత విమర్శ కాదని, ప్రభుత్వ విధానాలపై విమర్శ అని స్పష్టం చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మూడు బడ్జెట్లు పెట్టినా అమలు చేయలేదని, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీకి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సభలో కాంగ్రెస్ సభ్యులు అనుచిత భాష వాడుతున్నారని, ఆ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్‌పై బురద జల్లుతున్నాయని, ఇది రెండు పార్టీల మధ్య ఉన్న స్నేహాన్ని చూపిస్తోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికి ఆదర్శమని కేంద్ర మంత్రులు, అధికారులు చెప్పిన విషయాలను గుర్తుచేసిన ఆయన, ఈ ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని 'ఎకనామిక్ సర్వే'లో కూడా పేర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కొత్త ఆయకట్టులు సాగులోకి వచ్చాయని బడ్జెట్ లో చెప్పారని గుర్తు చేశారు. ప్రాజెక్టు విఫలమైతే కొత్తగా సాగు ఎలా జరుగుతుందో చెప్పాలని సవాల్ విసిరిన ఆయన, మల్లన్న సాగర్‌లో నీళ్లు నిల్వ ఉండటం, కాలువల ద్వారా సాగు సాగడం వంటి వాస్తవాలను ప్రస్తావించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణకు వచ్చి రైతులను అడగాలని, కాళేశ్వరం నీటితో పండుతున్న పంటలను చూడాలని ఆహ్వానించారు. రైతులకు నీళ్లు అందించడానికి తక్కువ నిధులు సరిపోతాయని, కానీ ప్రభుత్వం కావాలనే ఇవ్వడం లేదని ఆరోపించారు. తమపై ఉన్న ద్వేషాన్ని రైతులపై చూపవద్దని, వెంటనే నిధులు విడుదల చేసి కాలువలకు నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. చివరగా, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన అన్ని వేదికలపై పోరాడుతూనే ఉంటుందని, కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ పోరాటం కొనసాగుతుందని హరీష్ స్పష్టం చేశారు.

# లేక్ వ్యూ పార్క్‌లో మహనీయుల విగ్రహాలు

మొదటిపేజీ తరువాయి



పరిశీలించారు. ఈ పరిశీలనలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న అధికారిక ఆవిష్కరణకు ముందు ఈ పరిశీలన తుది సమీక్షగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రులు మరియు ఎమ్మెల్యేలు పూలే దంపతుల మహత్తర సేవలను స్మరించుకున్నారు. వెనుకబడిన వర్గాలు మరియు అణగారిన సమాజాల అభ్యున్నతికి వారు చేసిన కృషిని కొనియాడారు.మహాత్మా జ్యోతిరావు పూలే సమానత్వం, సామాజిక న్యాయం మరియు సర్వసామాన్య విద్య కోసం పోరాడిన మహత్తర సామాజిక సంస్కర్తగా గుర్తించబడ్డారు. సావిత్రిబాయి పూలే, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిగా, సమాజంలో ఉన్న తీవ్ర ప్రతిబంధకాలను ఎదుర్కొంటూ బాలికల విద్య కోసం చేసిన కృషికి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రాజెక్టును హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) అమలు చేస్తోంది. పూలే దంపతుల జ్ఞాపకార్థంగా ప్రజలకు అవగాహన కలిగించేలా ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. విగ్రహాల ఎత్తు: రెండు విగ్రహాలు 16 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ పరిశీలనలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొని పనుల పురోగతిని మంత్రులకు వివరించారు. వారిలో జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ కర్నన్, ఐఏఎస్, బీసీ సంక్షేమ కమిషనర్ శ్రీమతి బాల మాయాదేవి, ఐఏఎస్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి బి. సైదులు, ఐఎఫ్ఎస్, హైదరాబాద్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ *శ్రీమతి డి. హరిచందన, ఐఏఎస్*, అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ శ్రీ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, ఐఎఫ్ఎస్ తదితరులు ఉన్నారు. హెచ్ఎండీఏ తరఫున చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ అప్పారావు, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, టి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పూలే విగ్రహ ఏర్పాట్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

# నగరం నలువైపులా హైడ్రా అపరేషన్స్

మొదటిపేజీ తరువాయి

మంచిరేవుల గ్రామంలో ఏకంగా చెరువును మాయం చేసేయాలని చూసిన కబ్జాదారుల ప్రయత్నాలను హైడ్రా మంగళవారం అడ్డుకుంది. కబ్జాదారులు కూడా సాధారణ వ్యక్తులు కాదు.. బడా నిర్మాణ సంస్థలు. 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటకు నలువైపులా కబ్జాలకు తెరదీశారు. గ్రామ, రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా స్పష్టమైన ఆధారాలున్నాయి. 8.24 ఎకరాల చెరువుగా హెచ్ ఎం డీ ఏ గుర్తించింది. చెరువు కనిపించకుండా ఏకంగా 20 ఫీట్ల టిన్ షీట్స్‌తో ప్రహరీ నిర్మించి 4 ఎకరాలకు బడా రియల్ ఎస్టేట్ సంస్థ ఫెన్సింగ్ వేసింది. 20 ఫీట్ల రేకుల గోడ కట్టి లోపల చెరువు ఉందనేది కూడా తెలియకుండా ఆక్రమణలకు తెగబడింది ఆ సంస్థ. మరో వైపు ఇంకో నిర్మాణ సంస్థ 3 ఎకరాలను కబ్జా చేసింది. స్థానిక మాజీ ప్రజాప్రతినిధి కూడా ఎకరానికిపైగా కబ్జా చేసి వేరేవాళ్లకు అమ్మేశారు. ఇలా 8.24 ఎకరాల చెరువును కబ్జా చేసి అమ్ముకునే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. ప్లాట్లుగా మార్చుకొని ప్రీకాస్ట్ ఇటుకలతో ప్రహరీలు నిర్మించి అందులో తాత్కాలిక గదులు నిర్మించి ఉంటే.. వాటిని హైడ్రా పూర్తిగా తొలగించింది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి.. హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. 8.24 ఎకరాల నాగిరెడ్డికుంట కబ్జాలకు గురైందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించి.. ఈ మేరకు చర్యలు తీసుకుంది. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవడంతో నాగిరెడ్డి కుంటను బతికించుకున్నామని.. ఏమాత్రం ఆలస్యం అయినా శాశ్వత నిర్మాణాలు వచ్చేసేవని పేర్కొన్నారు. హైడ్రా చర్యలను అభినందించారు.


**150 ఫీట్ల రహదారిపై షాపుల దందాకు చెక్..**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ - గండిమైసమ్మ మండలం బౌరంపేట గ్రామ పరిధిలో గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారిపై అక్రమంగా నిర్మించిన షాపులను హైడ్రా మంగళవారం తొలగించింది. 150 అడుగుల ప్రధాన రహదారికి ఇరువైపులా ఓ వ్యక్తి ఆక్రమణలకు పాల్పడి తాత్కాలిక షెడ్డులు వేసి అద్దెలకు నడుపుతున్నాడనే ఫిర్యాదులను హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలతో రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించింది. ఇందులో స్క్రాప్ దుకాణాలు, ఇతర షాపుల వాళ్లకు రెండు నెలల ముందే ఖాళీ చేయాలని చెప్పి రహదారిని ఆనుకుని నిర్మించిన 10 షాపులు (షెడ్డులు)ను తొలగించింది. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగినట్టయ్యింది. HYDRAA అధికారుల చర్యలను స్థానికులు అభినందిస్తూ, రహదారిని విముక్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**1440 గజాల పార్కును కాపాడిన హైడ్రా..**

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా గట్‌కేసర్ మండలం అవుషాపూర్ గ్రామ పరిధిలో 68వ సర్వే నంబరులో 1987లో 60 ఎకరాల మేర లే ఔట్ వేశారు. ఇందులో 1440 గజాల స్థలాన్ని పార్కుకోసం కేటాయించారు. తర్వాత కొన్నాళ్లకు దానిని ప్లాట్లుగా మార్చారు. 6 ప్లాట్లు చేశారు. ఇదే విషయాన్ని హైడ్రా ప్రజావానిలో స్థానికులు ఫిర్యాదు చేశారు. అమ్మకాలు జరుగుతున్న సమయంలోనే పార్కు స్థలమంటూ హైడ్రా అడ్డుకుంది. మంగళవారం పార్కు చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న అధికారిక ఆవిష్కరణకు ముందు ఈ పరిశీలన తుది సమీక్షగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రులు మరియు ఎమ్మెల్యేలు పూలే దంపతుల మహత్తర సేవలను స్మరించుకున్నారు. వెనుకబడిన వర్గాలు మరియు అణగారిన సమాజాల అభ్యున్నతికి వారు చేసిన కృషిని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమానత్వం, సామాజిక న్యాయం మరియు సర్వసామాన్య విద్య కోసం పోరాడిన మహత్తర సామాజిక సంస్కర్తగా గుర్తించబడ్డారు. సావిత్రిబాయి పూలే, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిగా, సమాజంలో ఉన్న తీవ్ర ప్రతిబంధకాలను ఎదుర్కొంటూ బాలికల విద్య కోసం చేసిన కృషికి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రాజెక్టును హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) అమలు చేస్తోంది. పూలే దంపతుల జ్ఞాపకార్థంగా ప్రజలకు అవగాహన కలిగించేలా ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. విగ్రహాల ఎత్తు: రెండు విగ్రహాలు 16 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ పరిశీలనలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొని పనుల పురోగతిని మంత్రులకు వివరించారు. వారిలో జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ కర్నన్, ఐఏఎస్, బీసీ సంక్షేమ కమిషనర్ శ్రీమతి బాల మాయాదేవి, ఐఏఎస్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి బి. సైదులు, ఐఎఫ్ఎస్, హైదరాబాద్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ *శ్రీమతి డి. హరిచందన, ఐఏఎస్*, అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ శ్రీ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, ఐఎఫ్ఎస్ తదితరులు ఉన్నారు. హెచ్ఎండీఏ తరఫున చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ అప్పారావు, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, టి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పూలే విగ్రహ ఏర్పాట్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.




- లెక్కకు మించి ఇంటర్ కాలేజీల నిర్వహణలో
- ఒకే కాలేజీకి అనుమతి... అనధికారికంగా లెక్కలేనన్ని కాలేజీలు
- మొద్దునిద్రలో ఇంటర్మీడియట్ అధికారులు
- ఐఐటీ, జేఈఈ, నీట్ పేరిట రూ.లక్షల్లో ఫీజులు వసూళ్లు
- అత్తాపూర్ రెసోనాన్స్ దోపిడిపై ఫిర్యాదులు, విమర్శలు

పాఠశాల విద్యలోనే కాదూ... ఇంటర్ విద్యలోనూ రెసోనాన్స్ అక్రమపర్వం జోరుగా సాగుతున్నది. లేనిది ఉన్నట్టు నమ్మిస్తూ అమాయక తల్లిదండ్రుల ఆశలను రెసోనాన్స్ సొమ్ము చేసుకుంటోంది. ఒక కాలేజీకి మాత్రమే అనుమతి తీసుకున్న ఈ యాజమాన్యం అదే అనుమతిలో ఇతర ప్రాంతాల్లోనూ ఇంటర్ కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమవుతున్నది. ఇంటర్ బోర్డు అధికారులను మచ్చిక చేసుకున్న ఆ యాజమాన్యం అడ్డూ అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నది.




# 'రెసొనాన్స్' లెక్కెంత?

**వాస్తవ దర్పణం, రంగారెడ్డి :**

పాఠశాల విద్యలోనే కాదూ... ఇంటర్ విద్యలోనూ రెసోనాన్స్ అక్రమపర్వం జోరుగా సాగుతున్నది. లేనిది ఉన్నట్టు నమ్మిస్తూ అమాయక తల్లిదండ్రుల ఆశలను రెసోనాన్స్ సొమ్ము చేసుకుంటోంది. ఒక కాలేజీకి మాత్రమే అనుమతి తీసుకున్న ఈ యాజమాన్యం అదే అనుమతిలో ఇతర ప్రాంతాల్లోనూ ఇంటర్ కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమవుతున్నది. ఇంటర్ బోర్డు అధికారులను మచ్చిక చేసుకున్న ఆ యాజమాన్యం అడ్డూ అదుపు లేకుండా ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ లో ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ కాలేజీకి అసలు అనుమతి కూడా లేదని విశ్వసనీయంగా తెలిసింది. నగరంలో ఎక్కడో ఒక కాలేజీకి అనుమతి తీసుకున్న రెసోనాన్స్ యాజమాన్యం.. అదే కోడ్ తో పదుల సంఖ్యలో కాలేజీలు నిర్వహిస్తోందనే ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటికే స్థానికులు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇంటర్ బోర్డు అధికారులుకు ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన ఇంటర్ బోర్డు అధికారులు బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తమకు అనుకూలంగా మలుచుకున్నారు. రెసోనాన్స్ అక్రమాలను ఆ యాజమాన్యానికి వివరించి భారీ మొత్తంలోనే జేబులు నింపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఆ కాలేజీపై చర్యలకు ఇంటర్ బోర్డు అధికారులు ముందుకు రావడం లేదనే ప్రచారం జరుగుతున్నది. సాధారణ ఫీజులనే చెల్లించని స్థితిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆ కాలేజీ యాజమాన్యం ఐఐటీ, జేఈఈ, నీట్ పేరిట రూ.లక్షల్లో వసూళ్లు చేస్తూ అక్రమార్జనకు తెరలేపింది. ఆకర్షణీయ బ్రోచర్లు ప్రచురించి వాటిని పంపిణీ చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నది. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోన్న కాలేజీల భరతం పట్టాల్సిన ఇంటర్ బోర్డు అధికారులే వారికి తలొగ్గి.. వారి దోపిడిలో భాగస్వాములు కావడంతో బాధిత తల్లిదండ్రులు వీరిపై జిల్లా కలెక్టర్, ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెసోనాన్స్ అక్రమ బాగోతంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్ బోర్డు అధికారులు ఎలా స్పందిస్తారోననే చర్చ జోరుగా సాగుతున్నది.




# సామాజిక న్యాయం కోసం జ్యోతిబా పూలే పోరాటం

- మహిళలు చదువుకోవడం కోసం ఉద్యమించిన పూలే
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం
- బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పూలే విగ్రహ పనులను పరిశీలించిన మంత్రులు పొన్నం, కొండా సురేఖ



**వాస్తవదర్పణం, హైదరాబాద్, మార్చి 31:** ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ల ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిందని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్గా మార్చుకున్నామని, జ్యోతిబా పూలే సామాజిక న్యాయం కోసం ఎన్నో పోరాటాలు చేశారని, సావిత్రి బాయి పూలే మహిళలు చదువుకోవడం కోసం ఉద్యమించారని అన్నారు. ఇక్కడ దాదాపు 4 కోట్లతో మహాత్మాజ్యోతిబాపులే, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని, ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్క్ వద్ద ఏప్రిల్ 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభించుకునే మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతి పనులను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ , ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ , బిర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కవ్వంపల్లి సత్యనారాయణ, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్ , ముఠా గోపాల్ , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కార్పొరేషన్ చైర్మన్ లు, నూతి శ్రీకాంత్ గౌడ్ ,మెట్టు సాయి కుమార్, జెరిపాటి జైపాల్ , బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,దాసు ,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి, హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి 11న పూలే విగ్రహావిష్కరణ ప్రారంభం పై ఏర్పాట్లు సమీక్ష నిర్వహించారు.





# ఘనంగా శ్రీ పారిజాత పాఠశాల పట్టభద్రోత్సవం

- రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.

**వాస్తవదర్పణం, రామంతపూర్:** "మత్తు వదలండి - మైదానానికి రండి... మత్తు వదలండి - చదువుతో సత్తా చాటండి" అనే ఉత్తేజకరమైన నినాదం కేవలం మాటల్లోనే కాకుండా, రేపటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఆకాంక్షించారు. శ్రీ పారిజాత గ్రామర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆయన, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విలువైన సందేశాలను అందించారు. నేటి కాలంలో పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సెల్‌ఫోన్‌ను "ఆధునిక నరకం"గా అభివర్ణించారు. పిల్లలకు చిన్న వయసులోనే మొబైల్ ఇవ్వడం తగ్గించాలని, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే టీవీ ప్రభావం కూడా సమాజంలో ప్రతికూల ప్రభావాలను చూపుతోందని హెచ్చరించారు. "మొక్కై వంగనిది మానై వంగునా" అనే సామెతను ప్రస్తావిస్తూ, చిన్నప్పటి నుంచే పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కేవలం ఫీజులు చెల్లించడం మాత్రమే కాకుండా, తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడిపి, వారి ఆలోచనలు, స్నేహాలు మరియు ప్రవర్తనపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని చెబుతూ, చిన్నపాటి శిక్షణ కూడా విద్యార్థుల భవిష్యత్తును మలచడంలో భాగమని అభిప్రాయపడ్డారు. తన చిన్ననాటి అనుభవాన్ని పంచుకుంటూ, ఉపాధ్యాయుల క్రమశిక్షణే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. పాఠశాలలను దేవాలయాలుగా భావించి, అంకితభావంతో చదివితేనే ఉన్నతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థులలో మంచి మార్పులు వచ్చి, ఉత్తమ సమాజం నిర్మితమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు సువర్ణ సిండే, యువ మోర్చా నాయకులు మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఆర్య సమాజ్, తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వాస్తవదర్పణం, ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఆర్య సమాజ్ మరియు తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమంలో పాల్గొని రహదారి వెంబడి వెల్ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ మరియు తపస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పిస్తా హౌస్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే పనిని పూనుకోవడం నిజంగా చాలా గొప్ప విషయమని వారిని అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్, మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, ముద్ధం శ్రీనివాస్ యాదవ్ ,బాలకృష్ణ గౌడ్, జిల్లాల ప్రవీణ్ రామాంజనేయులు, బింగి శ్రీనివాస్, మార్కా శీను,ఆటో బాలు, శ్యామ్ బాలు, ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు, కార్యదర్శి బొల్లం విజయ్ కుమార్, అధ్యక్షులు మహేందర్ జైస్వాల్, కార్యదర్శి పండిత్ విజయ్ కుమార్, పి లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, సంతోషి , లతా , మున్ని కుమారి, సంపత్ రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు



# బాక్స్ డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

**వాస్తవదర్పణం, ఉప్పల్:** నాచారం డివిజన్ భవాని నగర్ లో బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత భూగర్భ డ్రైనేజీల కొరకు అలాగే సిమెంట్ రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయడంతోపనులు చకచకా నడుస్తున్నాయి.కానీ వర్షాకాలంలో తార్నాక, విఎస్ టి కాలనీ స్నేహపురి కాలనీలోని వరద నీరు భవాని నగర్ లో వచ్చి ఇళ్లలోకి చేరుతుందని ఈ సమస్య పరిష్కరించడానికి హనుమాన్ టెంపుల్ నుండి పెద్దనాల వరకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తప్పకుండా బాక్స్ డ్రైన్ కొరకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మరియు రాయుడు మధుసూదన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రామంతాపూర్ గాంధీ నగర్‌లో విద్యుత్ సమస్యలకు చెక్!

- బస్తి బాట కార్యక్రమంలో భాగంగా 8 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు
- రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ చొరవతో పరిష్కారం

**వాస్తవ దర్పణం, రామంతపూర్:** రామంతపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ స్తంభాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బస్తి బాట" కార్యక్రమంలో భాగంగా ఈ సమస్యను గుర్తించి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి గారితో మరియు అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకునేలా చేశారు. దీంతో గాంధీ నగర్ ప్రాంతంలో 8 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ చర్యతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రఫీక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలి లింగం గారు ప్రధాన కార్యదర్శి లఘుసాని శ్రీనివాస్ గౌడ్ నరసింహ రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మొహమ్మద్ మథిన్ సూర్య ఐకాన్ స్వామి నరేష్ షేక్ ఖాజా అహ్మద్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల రక్షణకు చారిత్రాత్మక బిల్లు

- రవి రాజ్ రాథోడ్ అభినందనలు

**వాస్తవదర్పణం, హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభలో ఆమోదం పొందిన తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ బిల్, 2024పై న్యాయవాది మరియు ఎన్‌బీఎంఐ మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులపై జరిగే దాడులను నివారించేందుకు కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు, సంబంధిత మంత్రులు మరియు తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టం అమలుతో న్యాయవాదుల్లో నమ్మకం పెరుగుతుందని, న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు.



# మహిళా ప్రయాణికులకు మహత్తర వరం

- ₹10,000 కోట్ల ఆదా!

**వాస్తవ దర్పణం, వెంకటరెడ్డి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అద్భుతమైన మైలురాయిని చేరుకుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఏకంగా 10,000 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకోవడం విశేషం. మహిళా సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు ఇది ఒక నిలువెత్తు నిదర్శనం. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, డిపో మేనేజర్ శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ మేనేజర్ రోహిణి మేడం ఆధ్వర్యంలో మహిళా ప్రయాణికులను సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అరుణ్ పటేల్ గారు మరియు డిపో అధికారులు మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం కోసం ఆలోచించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ ఈ అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టిన గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. వేల కోట్ల రూపాయల ఆదా అంటే అది లక్షలాది కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుందని ఈ సందర్భంగా కొనియాడారు.



# రాధా స్టడీ హాల్స్ ప్రారంభం

**వాస్తవదర్పణం, ఉప్పల్:** ఈసీఐఎల్ పరిధిలో గల గ్రీన్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన రాధా స్టడీ హాల్స్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ తో కలిసి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి స్టడీ హాల్స్ ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రశాంత వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విజయానికి ఇది దోహదపడుతుందని అన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ, యువతకు విద్యా వనరులు అందుబాటులో ఉండడం చాలా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు స్థానిక నాయకులు, విద్యార్థులు మరియు ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.





## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు

# మరోసారి భారీగా నిధుల మంజూరు!

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.కోటి 29 లక్షల నిధులు
- కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**వాస్తవ దర్పణం, వెంకటరెడ్డి నగర్:** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ.1కోటి 29 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ గారు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి గారు చెప్పారు. మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ లోనే వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు.

**మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలు..**

రామంతాపూర్ బాగాయత్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీ, లో రూ.24 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ లో రూ.41 లక్షల తో అండర్ డ్రైనేజీ నిర్మాణం. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ బాలకృష్ణ నగర్ లో రూ.48 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. మంజూరు చేయించి నాలుగు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అయా కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్యానగర్,బాలకృష్ణ నగర్,శ్రీనగర్ కాలనీ,లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.







# ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజిరెడ్డి పేరు పట్ల హర్షం

**వాస్తవదర్పణం, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన "ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్"కు "శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.104కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మా అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఇదే విధంగా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛమైన మంచినీరు!

- రూ.11 లక్షలతో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

**వాస్తవదర్పణం, ఉప్పల్:** ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి వాస్తవ దర్పణం, ఉప్పల్: గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ లోని చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి చిరు వ్యాపారులతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్ కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈమేరకు రూ.11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ గారు, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా,బుసం రఘునాథ్ రెడ్డి, సేటు, పూజారి, హనుమంతు, తుమ్మల రాజేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్,రాజు,పి హనుమంత్ రెడ్డి, సీఎహ్ దేవేందర్, ఎస్ బాలరాజు, ఎస్ శ్రీనివాస్, ఎస్ తరుణ్, ఎస్ మహేష్, అశ్విన్ రెడ్డి, భద్రప్ప, వెంకటేష్, ప్రసాద్, శ్రీనివాస్, మహేష్, వేణు గోపాల్ రెడ్డి, శేఖర్, మల్లేష్, మోహన్ నాయక్, జనగామ జయ లక్ష్మి, గుండెల్లి అనిత, అడ్ల సుశీల, కొండమడుగు రేణుక, సువర్ణ గారు,పీరాంబి, సిద్దమ్మ, లత, బోడ బాలమ్మ, లక్ష్మి భాయ్ , రేణుక, రాధా, పూల లక్ష్మి, వీర మని,మహేహశ్వరి, హేమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ONE CARE CONNECT
Promoting Preventive Care, Delivering Personalized Care !
+91 905 954 8787 / 7207337293
Modern Profound Tech Park, 3rd Floor, Kondapur, Telangana - 84.
www.onecareconnect.com


# అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్ అధికంగా తింటే
# 67% హృదయ వ్యాధి ముప్పు

అంతర్జాతీయ హృదయ పరిశోధకుల బృందం నిర్వహించిన సమగ్ర అధ్యయనం ఒక తీవ్రమైన నిజాన్ని బయటపెట్టింది ప్యాకేజ్డ్ స్నాక్స్, ఇన్‌స్టెంట్ నూడిల్స్, సాఫ్ట్ డ్రింక్స్ మరియు ఫాస్ట్ ఫుడ్ వంటి అల్ట్రాప్రాసెస్డ్ ఆహారాలను అధికంగా తినే వారిలో హృదయ వ్యాధి వచ్చే అవకాశం 67 శాతం ఎక్కువగా ఉంటుంది.



### అధ్యయనం - కీలక గణాంకాలు

- 10 లక్షలకు పైగా మంది పాల్గొన్న సుదీర్ఘ పరిశోధన
- అల్ట్రాప్రాసెస్డ్ ఆహారం ఎక్కువగా తినే వారిలో హృదయ వ్యాధి ముప్పు 67% అధికం
- గుండెపోటు (Heart Attack) సంభావ్యత 40% ఎక్కువ
- స్ట్రోక్ ముప్పు 30% పెరుగుతుందని తేల్చారు
- పరిశోధన కాలం: 15 సంవత్సరాలు వయసు, జాతి, జీవనశైలి అన్నీ పరిగణించారు

| నివారించవలసినవి | ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు |
|---|---|
| ఫ్రెంచ్ ఫ్రైస్, బర్గర్లు | తాజా కూరగాయలు, అన్నం |
| కోలా, ఎనర్జీ డ్రింక్స్ | తాజా పండ్లు, పాలు |
| ఇన్‌స్టెంట్ నూడిల్స్, రెడీ-టు-ఈట్ | పప్పులు, గింజలు, చిక్కుళ్ళు |
| బిస్కెట్లు, చిప్స్, కుర్కురే | అంకురించిన ధాన్యాలు |
| ప్రాసెస్డ్ మాంసం - సాసేజ్, నగెట్స్ | ఇంట్లో చేసిన సాంప్రదాయ వంటలు |

### అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్ అంటే ఏమిటి?

పరిశ్రమల్లో తయారయ్యే ఈ ఆహారాలలో అధిక స్థాయిలో ఉప్పు, చక్కెర, కొవ్వు, కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్ మరియు ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లు ఉంటాయి. పోషక విలువలు చాలా తక్కువగా ఉండటమే కాకుండా, ఇవి శరీరంలో తీవ్రమైన వాపు (Inflammation) మరియు ఆక్సీకరణ ఒత్తిడిని (Oxidative Stress) కలిగిస్తాయి.

### ఎందుకు హాని చేస్తాయి?

**వైద్య నిపుణుల వివరణ:**

- అధిక సోడియం రక్తపోటు పెరగడం, రక్తనాళాలు గట్టిపడటం
- రిఫైన్డ్ షుగర్ ట్రైగ్లిసరైడ్స్ పెరిగి హృదయానికి నేరుగా హాని ట్రాన్స్ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్ (LDL) పెంచి మంచి కొలెస్ట్రాల్ (HDL) తగ్గిస్తాయి
- కృత్రిమ సంయోజకాలు శరీరంలో దీర్ఘకాలిక వాపుకు కారణమవుతాయి
- అతి వేగంగా జీర్ణం ఇన్సులిన్ స్థాయిలను అస్తవ్యస్తం చేస్తాయి

### భారతదేశంలో పరిస్థితి

భారతదేశంలో ప్యాకేజ్డ్ ఆహార మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. నగరాల్లో పనిచేసే యువతరం, పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు ఎక్కువగా ఈ ఆహారాలపై ఆధారపడుతున్నారు. వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు మన సాంప్రదాయ ఆహారం వదులుకోవడం వల్లే హృదయ వ్యాధులు, మధుమేహం, స్థూలకాయం 3040 ఏళ్ళ వయసులోనే వస్తున్నాయి.

### మీరు ఏమి చేయవచ్చు?

**హృదయాన్ని కాపాడుకోవడానికి చిట్కాలు:**

- ఇంట్లో వండిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి
- ప్యాకేజ్డ్ ఆహారంపై పోషక లేబుల్ తప్పకుండా చదవండి
- రోజూ కనీసం 8 గ్లాసుల నీళ్ళు తాగండి సాఫ్ట్ డ్రింక్స్ కాదు
- రోజూ 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం
- సంవత్సరానికి ఒకసారి హృదయ పరీక్ష (ECG, కొలెస్ట్రాల్ టెస్ట్) చేయించుకోండి
- ఒత్తిడిని తగ్గించుకోండి యోగా, ధ్యానం అలవాటు చేసుకోండి
- కిరాణా సామాను కొనేటప్పుడు తాజా కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు ఎంచుకోండి

### జాగ్రత్త వహించండి - హృదయం మీతో ఉంటుంది!

మీ పిల్లలకు, కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పండి. ప్యాకేజ్డ్ ఫుడ్ ఒక అలవాటు మార్చుకోవచ్చు. ఆ మార్పే మీ హృదయాన్ని దశాబ్దాల పాటు సురక్షితంగా ఉంచుతుంది.




డాక్టర్ ఎం. గంగాధర్
ప్రోగ్రామ్ డైరెక్టర్
One Care Connect (Curion Connect Pvt Ltd)-హైదరాబాద్.




# 'హైదరాబాద్‌లో క్యాన్సర్ ముప్పు'

ప్రతి 6 మంది మహిళల్లో ఒకరికి, ప్రతి 8 మంది పురుషుల్లో ఒకరికి ప్రమాదం అయినా స్క్రీనింగ్ రేటు 4%కు మించడం లేదు. ICMRNCDIR నివేదిక అలారంకు గురిచేస్తున్నది, నగరంలో క్యాన్సర్ ప్రమాదాలు పెరుగుతున్నాయి, కానీ నివారణ చర్యలు వెనుకబడి ఉన్నాయి. హైదరాబాద్: భారత వైద్య పరిశోధన మండలి (ICMR) మరియు జాతీయ క్యాన్సర్ వ్యాధి రిజిస్ట్రీ (NCDIR) విడుదల చేసిన తాజా నివేదిక నగరంలో క్యాన్సర్ ప్రమాదాలపై తీవ్రమైన హెచ్చరికలు ఇచ్చింది. ఈ నివేదిక ప్రకారం హైదరాబాద్‌లో ప్రతి 6 మంది మహిళల్లో ఒకరికి, మరియు ప్రతి 8 మంది పురుషుల్లో ఒకరికి 74 సంవత్సరాల వయసు లోపు క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఇంత ముప్పు ఉన్నప్పటికీ మహిళల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు కేవలం 4% కంటే తక్కువగా ఉంది. సర్వైకల్ క్యాన్సర్, స్తన క్యాన్సర్ వంటి వ్యాధులు ముందే గుర్తిస్తే చాలా మటుకు నయం చేయవచ్చు అయితే అవగాహన లేమి మరియు ఆర్థిక అడ్డంకులు స్క్రీనింగ్‌కు అడ్డుపడుతున్నాయి. నిపుణులు పేర్కొన్న ప్రకారం పట్టణ జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, పొగతాగడం మరియు మద్యపానం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి. హైదరాబాద్ వంటి మహా నగరాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. వైద్య నిపుణులు ప్రజలను 40 సంవత్సరాల తర్వాత తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా మహిళలు పేప్ స్మేర్ పరీక్ష మరియు మామోగ్రఫీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**మూలం: ICMR-NCDIR జాతీయ క్యాన్సర్ నివేదిక 2025.**

# రోగనిరోధక శక్తికి విటమిన్ సి రోజువారీ తీసుకోవడం ఎందుకు అవసరం?




**చిన్న అలవాటే పెద్ద మార్పు తీసుకొస్తుంది - రోజూ విటమిన్ సి తీసుకోవడం మీ శరీరాన్ని లోపల నుండి బలపరుస్తుంది.**

నిత్యజీవితంలో మనం తినే ఆహారంలో విటమిన్ సి పాత్ర చాలా కీలకమైనది. దీన్ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా పిలుస్తారు. శరీరానికి రోగనిరోధక శక్తిని అందించడంలో ఈ విటమిన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మన శరీరం విటమిన్‌సి ని స్వయంగా తయారు చేసుకోలేదు కాబట్టి, దీన్ని రోజువారీ ఆహారం లేదా సప్లిమెంట్ల ద్వారా తీసుకోవాల్సి ఉంటుంది.

సాధారణ వ్యక్తికి 65-90 mg/రోజు తీసుకోవడం అవసరం గరిష్ట పరిమితి 2000 mg.

### విటమిన్ సి ఏ పనులు చేస్తుంది?

**తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది**

యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది • కణాలను నాశనం నుండి రక్షిస్తుంది • ఇనుమును శోషించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి తక్కువగా ఉన్నప్పుడు శరీరం తరచూ జలుబు, జ్వరం, అలసట వంటి సమస్యలకు గురవుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో మరియు ఋతు మార్పుల సమయంలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. అలాంటి సమయాల్లో విటమిన్ సి తీసుకోవడం శరీరానికి అదనపు రక్షణ కవచంగా పని చేస్తుంది.

### రోజువారీ ఆహారంలో విటమిన్ సి ఎక్కడ లభిస్తుంది?

**1. పండ్లు**

నిమ్మకాయ, నారింజ, జామ, ఆమలకి, పైనాపిల్, స్ట్రాబెర్రీ.

**2. దేశీయ ఉత్పత్తులు**

రేగు పండు, కరివేపాకు, పుదీనా, ధనియాలు

**3. కూరగాయలు**

క్యాప్సికం, టమాటా, బ్రోకలీ, పాలకూర, బంగాళదుంప

**4. కూరగాయలు**

క్యాప్సికం, టమాటా, బ్రోకలీ, పాలకూర, బంగాళదుంప

రోజుకు 65 నుండి 90 మిల్లీగ్రాముల విటమిన్ సి తీసుకోవడం సాధారణ వ్యక్తికి సరిపోతుంది. పొగతాగేవారికి, గర్భిణీలకు మరియు తీవ్రమైన అనారోగ్యంలో ఉన్నవారికి అధిక మోతాదు అవసరం కావచ్చు కానీ వైద్యుని సలహా తీసుకున్న తర్వాతనే. అతిగా తీసుకుంటే పొట్ట నొప్పి, అతిసారం వంటి సమస్యలు రావచ్చు. అందుకే సహజ ఆహార వనరుల ద్వారా విటమిన్ సి పొందడం ఉత్తమం. ప్రతిరోజూ ఒక నిమ్మకాయ రసం లేదా ఒక జామకాయ తినడం చాలా సులభమైన మరియు సమర్థమైన మార్గం.

### నిపుణుల సూచన:

ఆహారాన్ని ఎక్కువగా వేయించడం లేదా నీళ్ళలో ఉడకించడం వల్ల విటమిన్ సి నశించిపోతుంది. కూరగాయలను తక్కువ నీళ్ళలో, తక్కువ సేపు వండండి లేదా పచ్చిగా తినండి.

**మూలం:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మరియు భారత పోషకాహార సంస్థ మార్గదర్శకాలు.




డాక్టర్. మేఘా చంద్రకాంత్ టెర్సే
పోషకాహార నిపుణురాలు
క్లినికల్ న్యూట్రిషన్ మరియు SIOP-PODC న్యూట్రిషన్
ట్రి కార్డర్ క్లినిక్స్-హైదరాబాద్



ONE CARE CONNECT
Promoting Preventive Care, Delivering Personalized Care !
WEIGHT MANAGEMENT
Control Your Weight
Control Your Health




About One Care Connect
One Care Connect is a healthcare company providing services to the students, adults, and corporate professionals. It include's health screenings, wellness programs, and teleconsultation services.

SERVICES WE OFFER:
1. Reduced Risk of Chronic Diseases: Lower your risk of heart disease, diabetes, and certain cancers.
2. Improved Mental Health: Achieve better mood stability and reduced anxiety.
3. Enhanced Mobility: Experience increased energy and improved physical performance.
4. Better Sleep: Enjoy higher quality sleep and reduced sleep apnea symptoms.
5. Increased Longevity: Maintain a healthier lifestyle for a longer, more fulfilling life.

WHY CHOOSE US?
Certified Medical Professionals
Affordable & Transparent Pricing
Friendly & Caring Service
24/7 Emergency Support

CALL US FOR HEALTH CONSULTATION +91 905 954 8787 +91 720 733 7293
Modern Profound Tech Park, 3rd Floor, Kondapur, Hyderabad, Telangana 500084.
support@onecareconnect.com
www.onecareconnect.com




# గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ యూనిట్లపై దాడి చేస్తాం!

వాస్తవదర్పణం నేషనల్ డెస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల నేపథ్యంలో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (IRGC) కీలక హెచ్చరికలు చేసింది. హర్మూజ్ జలసంధిని తెరవకుంటే ఖర్గ్ ద్వీపం, విద్యుత్ కేంద్రాలను పేల్చి వేస్తామని ట్రంప్ హెచ్చరించగా.. తామేమీ తక్కువ కాదంటూ యాపిల్, మైక్రోసాఫ్ట్ సహా ఆ దేశానికి చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని ఐఆర్‌జీసీ బదులు హెచ్చరిక చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమెరికాలోని టెక్ కంపెనీలే తమ ప్రధాన లక్ష్యమని ఐఆర్‌జీసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. పశ్చిమాసియా యుద్ధంలో ఊహించని విధంగా ప్రతి దాడులతో అమెరికాకు ముచ్చెమటలు పట్టిస్తున్న ఇరాన్ ఈసారి ఆ దేశంలోని టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకోనుంది. ఖర్గ్ ద్వీపం, విద్యుత్ కేంద్రాలను పేల్చి వేస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో అమెరికాకు వణుకు పుట్టించేలా ప్రముఖ టెక్ సంస్థలపై, పారిశ్రామిక కేంద్రాలపై దాడులు చేయాలనుకుంటోంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రతీకార దాడులను తీవ్రతరం చేస్తామని, 18 సాంకేతిక కంపెనీలను టార్గెట్ చేస్తామని మంగళవారం ఐఆర్‌జీసీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్, ఇంటెల్, ఐబీఎం, టెస్లా, బోయింగ్.. వంటి కంపెనీలపై దాడులు చేసి.. వాటి వ్యవస్థను దెబ్బతీస్తామని హెచ్చరించింది. 'ఇరాన్‌పై అమెరికా దాడులకు ప్రతిచర్యగా ఈ 18 కంపెనీల యూనిట్లపై దాడులు చేస్తాం. ఏప్రిల్ 1 వ తేదీ బుధవారం టెహ్రాన్ కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల నుంచి దాడులు కొనసాగుతాయి. ఉగ్ర స్థావరాలను గుర్తించే అమెరికా ఐసీటీ, ఏఐ కంపెనీలు ఇకపై మా న్యాయబద్ధమైన లక్ష్యాలు' అని ఐఆర్‌జీసీ ప్రకటించింది.



# భూతల యుద్ధానికి సిద్ధమైన అమెరికా..

## వెయిటింగ్... దమ్ముంటే రావాలంటూ ఇరాన్ సవాల్

వాస్తవదర్పణం, నేషనల్ డెస్క్:

అమెరికాఇరాన్ యుద్ధం మరింత తీవ్రతరం కానుంది. ఇరాన్‌పై దాడుల్ని ఇంకా తీవ్రం చేసేందుకు పశ్చిమాసియాలో అమెరికా భారీ దళాల్ని మోహరిస్తోంది. యూఎస్ఎస్ ట్రిపోలి నౌకలో 3,500 ట్రూపుల్ని రంగంలోకి దించింది. ఇప్పటికే ఈ సైన్యం యుద్ధ ప్రభావిత ప్రాంతమైన పశ్చిమాసియా చేరుకుంది. ముఖ్యంగా ఇరాన్ సమీప దీవుల్లోపాటు, ఇరాన్‌పై అవసరమైతే భూతల దాడులు చేయాలని అమెరికా భావిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ హెచ్చరిక జారీ చేసింది. అమెరికాను ఎదుర్కోవడానికి తమ సైన్యమైన ఎలైట్ కమాండోస్ సిద్ధంగా ఉందని ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా ఒక వీడియో విడుదల చేసింది. ఇందులో ఇరాన్ ఎలైట్ కమాండోస్ యుద్ధ సన్నాహాల్లో ఉన్నారు. ఆయుధాలు ప్రయోగించడం, శత్రువుల్ని ఎదుర్కోవడం వంటి వాటికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా "దమ్ముంటే దగ్గరకు రండి. మేం మీ కోసమే ఎదురుచూస్తున్నాం" అంటూ సందేశాన్ని అమెరికా సైన్యానికి పంపింది. అమెరికా దాడుల్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. అంతకుముందు కూడా వారికి ఇరాన్ ఇలాంటి హెచ్చరికే జారీ చేసింది. అమెరికన్ దళాలు అక్కడి పర్షియన్ షార్క్‌లకు మంచి ఆహారంగా మారడం ఖాయమని హెచ్చరించింది. మరోవైపు తాజా యుద్ధంపై ఇంకోవైపు చర్చల ప్రతిపాదన కూడా కొనసాగుతోంది. అమెరికా ఒకవైపు బలగాల్ని మోహరిస్తూనే, మరోవైపు ఇరాన్‌తో చర్చలు జరపాలని భావిస్తోంది. దాడులు ఇంకా తీవ్రతరం కాకముందే ఇరాన్ యుద్ధం ముగించాలని ట్రంప్ కోరుతున్నాడు.

# కామన్ సివిల్ కోడ్.. లవ్ జీహాద్ పై చట్టం

- అసోంలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ
- మహిళలకు రూ. 3000 హామీ

వాస్తవ దర్పణం, నేషనల్ డెస్క్:



అసోంలో ఏప్రిల్ 9న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ ప్రకటించింది. రాజధాని గుహవటిలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ సైకియా తదితరులు మేనిఫెస్టో విడుదల చేశారు. సంకల్ప పాత్ర పేరుతో రూపొందిన ఈ మేనిఫెస్టోలో బంగ్లాదేశీయులను రాష్ట్రం నుంచి పంపించడంతోపాటు యూసీసీ చట్టంపై కూడా ప్రజలకు హామీ ఇచ్చింది. మూడోసారి ఎన్నికైతే అసోం యాక్ట్ 1950 ప్రకారం రాష్ట్రం నుంచి బంగ్లాదేశీయులను తరిమేస్తామని సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు. 24 గంటల్లోగా జిల్లా అధికారులతో కలిసి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారిని పంపించేస్తామని ప్రకటించారు. ఒక్క అంగుళం భూమిని కూడా అసోం నుంచి వారికి ఇవ్వబోమన్నారు. అసోంలో యూసీసీ (యునిఫాం సివిల్ కోడ్) అమలు చేయడంతోపాటు, లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌ను అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. రాబేయే ఐదేళ్లలో బంగ్లాదేశీ వలసదారులైన మియాల మూలాల్ని దెబ్బతీస్తామని చెప్పారు. మేనిఫెస్టోలోని కీలక అంశాలివి. ఐదేళ్లలో అసోంను వరదల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటం. మొదటి రెండేళ్లలో వరదల నివారణ కోసం రూ.18,000 కోట్లు కేటాయింపు. యూసీసీకి సంబంధించి ఆరో షెడ్యూల్ ప్రకారం గిరిజన ప్రాంతాలను మినహాయిస్తారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం. ఐదేళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. ఒరునోదయ్ స్కీం కింద ప్రస్తుతం మహిళలకు అందిస్తున్న రూ.1,250ని రూ.3,000కు పెంచుతారు. అలాగే రాష్ట్రంలో ఉచిత విద్యను అందిస్తారు. తేయాకు తోటల్లో పని చేసే కార్మికులకు రోజువారీ వేతనం రూ.500కు పెంపు. రవాణా రంగానికి రూ.5 లక్షల కోట్లు కేటాయింపు. ముఖ్యమంత్రి మహిళా ఉద్యమిత స్కీం కింద మహిళలకు రూ.25,000 ఆర్థిక సాయం. వన్ డిస్ట్రిక్, వన్ ఇనిస్టిట్యూషన్ మోడల్ కింద ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్, ఒక యూనివర్సిటీ, ఒక ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తారు.



# టీవీకే చీఫ్ విజయ్ పై కేసు

- ఎన్నికల నియమావళి ఉల్లంఘించారంటూ ఫిర్యాదు

మిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు విజయ్‌పై ఈసీ కేసు నమోదు చేసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు పెరావల్లూర్ పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై కేసు నమోదైంది. ఒక పబ్లిక్ మీటింగ్ సందర్భంగా రూల్స్ అతిక్రమించినందుకుగాను, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయ్‌పై కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రమంతా ఎన్నికల వేడి మొదలైంది. ఈ నేపథ్యంలో టీవీకే చీఫ్ విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించాడని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే, రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయ్‌పై ఐదు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్‌తోపాటు సభకు హాజరైన దాదాపు 5,000 మంది పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు సమాచారం. దీనిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

- ఢిల్లీలో లష్కర్ ఏ తొయిబా ఉగ్రవాది అరెస్టు

వాస్తవదర్పణం, నేషనల్ డెస్క్

దేశంలో భారీ ఉగ్రకుట్ర బయటపడింది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు సహకరిస్తున్న షబ్బీర్ అహ్మద్ అనే ఉగ్రవాదిని ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి ఉగ్రదాడులకు సంబంధించి కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని వాణిజ్య ప్రాంతాలు, హిందూ దేవాలయాలే టార్గెట్‌గా ఎంచుకున్నట్లు వెల్లడైంది. విశ్వసనీయ సమచారం ప్రకారం.. బంగ్లాదేశ్ కేంద్రంగా పని చేసే ఉగ్రసంస్థలతో, అలాగే పాక్ ఉగ్రవాద సంస్థలతోనూ ఢిల్లీకి చెందిన షబ్బీర్ అహ్మద్ సంబంధాలు కలిగి ఉన్నాడు. దేశంలోని కీలక ప్రదేశాలకు సంబంధించిన సమాచారాన్ని అతడు లష్కరే తొయిబా వంటి సంస్థలకు చేరవేశాడు. ఢిల్లీలోని ప్రధాన కేంద్రాల్ని వారు లక్ష్యంగా ఎంచుకుని, అనేక ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని హిందూ ఆధ్యాత్మిక కేంద్రాలైన కల్కాజి టెంపుల్, చాతర్‌పూర్ టెంపుల్, లోటస్ టెంపుల్‌లతోపాటు ప్రధాన వాణిజ్య కేంద్రాలైన కొన్నాట్ ప్లేస్, పహర్‌గంజ్ వంటి కమర్షియల్ హబ్స్‌ను ఎంచుకున్నారు. షబ్బీర్ అహ్మద్ వాటిని మొత్తం పరిశీలించి, అక్కడి వివరాల్ని వీడియోలుగా చిత్రీకరించి, వాటిని పాక్ ఉగ్రసంస్థలకు చేరవేశాడు. షబ్బీర్ ఒంటరిగా తిరుగుతూ ఆ ప్రదేశాల వివరాల్ని సేకరించాడు. అతడు బంగ్లాదేశ్, పాక్ ఉగ్రవాద సంస్థలతోపాటు ఐఎస్ఐ వంటి పాక్ ఇంటెలిజెన్స్ సంస్థలతో కూడా కలిసి పని చేస్తున్నాడు. బంగ్లాదేశ్‌లో ఒక కొత్త తీవ్రవాద సంస్థను స్థాపించాలనే లక్ష్యంలో భాగంగా షాబిద్, మిగతా ఉగ్రవాదులు కలిసి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో సభ్యుల్ని చేర్చుకోవడం, ఉగ్రవాదంపై ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలు లక్ష్యంగా వీరు పని చేస్తున్నారు. భారత నిఘా సంస్థల నుంచి తప్పించుకునేందుకు షబ్బీర్.. టెలిగ్రాం వంటి యాప్స్ వాడేవాడు. ఇటీవల ఇలాగే జమ్మూ కాశ్మీర్‌లో ఇలాగే టీఆర్ఎఫ్ (ద రెసిస్టెన్స్ ఫ్రంట్) అనే ఉగ్ర సంస్థ పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీ పోలీసులు సరైన సమయంలో షబ్బీర్ అనే ఉగ్రవాదిని గుర్తించడంతో భారీ కుట్ర భగ్నమైంది.



TATA IPL 2026

## నేటి మ్యాచ్

లక్నో X ఢిల్లీ



# వైభవ్ సూర్యవంశీని ఇంగ్లండ్ కు పంపండి

టీమిండియా టీనేజ్ సెన్సేషన్, రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతని బ్యాటింగ్ అద్భుతమని కొనియాడిన మైఖేల్ వాన్.. ఆలస్యం చేయకుండా అతన్ని అంతర్జాతీయ క్రికెట్ ఆడించాలని బీసీసీఐకి సూచించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యంశీ (17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసింది. 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది. వైభవ్ బ్యాటింగ్‌కు ఫిదా అయిన మైఖేల్ వాన్.. అతన్ని వెంటనే భారత జట్టులోకి తీసుకోవాలని, టీమిండియా అప్‌కమింగ్ ఇంగ్లండ్ టూర్‌కు పంపించాలని సూచించాడు. 'వైభవ్ భారత జట్టులో ఎప్పుడు అరంగేట్రం చేస్తాడు. ఐపీఎల్ సీజన్‌కు ఇది ఆరంభం మాత్రమే అయినప్పటికీ, భారత జట్టు కొన్ని నెలల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో వైట్ బాల్ సిరీస్‌లు ఆడనుంది. బీసీసీఐ తెలివిగా ఆలోచిస్తే.. ఆ పర్యటనకు వైభవ్‌ను టీ20 జట్టులో చేర్చాలి. అతనికి తుది జట్టులో చోటు ఇవ్వకపోయినా.. సీనియర్ ఆటగాళ్లతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకునే అనుభవం కల్పించాలి. 15 ఏళ్ల బాలుడికి ఇంగ్లండ్ పర్యటనకు అనుమతిస్తారో లేదో నాకు తెలియదు. కానీ అతనికి ఆ అనుభవాన్ని ఇవ్వడం భారత క్రికెట్‌కు మంచిది. అతను ఆడటానికి అర్హుడనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. యశస్వి జైస్వాల్ ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. కానీ వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరుతో అతను ఒక సాధారణ ఆటగాడిలా కనిపించాడు. జైస్వాల్ బంతిని అంచనా వేస్తూ ప్రశాంతంగా ఆడటానికి ప్రయత్నించగా.. ఈ కుర్రాడు మాత్రం కేవలం బంతిని మైదానం బయటకు పంపడంపైనే ఫోకస్ పెట్టాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం.'అని మైఖేల్ వాన్ చెప్పుకొచ్చాడు.

# పంజాబ్‌ను గెలిపించిన కూపర్



## పోరాడి ఓడిన గుజరాత్..!

ఐపీఎల్‌లో వరుసగా నాలుగో మ్యాచ్‌లో ఛేజింగ్ జట్టే విజేతగా నిలిచింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల విజృంభణతో గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసిన పంజాబ్‌ను కూపర్ కొన్నొల్లీ(74 నాటౌట్) ఒంటిచేత్తో గెలిపించాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37) మెరుపులతో అలవోకగా లక్ష్యాన్ని అందుకునేలా కనిపించినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(329) వరుస వికెట్లతో భయపెట్టాడు. కానీ, చివరిదాకా నిలబడిన కూపర్.. గ్జావియర్ బార్ట్‌లెట్ (11 నాటౌట్)తో కలిసి జట్టును గెలిపించాడు. పద్దెనిమిదో సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ విజయంతో పంతొమ్మిదో సీజన్‌ను మొదలెట్టింది. ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా చివరిదాకా నిలబడిన కూపర్ పంజాబ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ముల్లన్‌పూర్‌లో గుజరాత్‌ను 162కే కట్టడి చేసిన పంజాబ్ కింగ్స్‌కు కగిసో రబడ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) అశోక్ శర్మ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. 7 పరుగులకే వికెట్ పడిన వేళ కూపర్ కొన్నొల్లి() జతగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37) లు దూకుడుగా ఆడాడు. రెండో వికెట్‌కు 76 రన్స్ జోడించిన ఈ జంటను రషీద్ ఖాన్ విడదీశాడు. ప్రభ్‌సిమ్రన్ ఔటయ్యాక వచ్చిన శ్రేయాస్ అయ్యర్(18), నేహల్ వధేరా(3)లు విఫలమయ్యారు. అప్పటికీ పంజాబ్ విజయానికి 42 బంతుల్లో యాభై రన్స్ అవసరమవ్వగా కొన్నొల్లి, శషాంక్ సింగ్()లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. కానీ, ఇంపాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(329) తెలివైన బౌలింగ్‌తో వరుస బంతుల్లో శశాంక్, మార్కస్ స్టోయినిస్(0)ను ఔట్ చేయడంతో గుజరాత్ రేసులోకి వచ్చింది. రబడ ఓవర్లో కొన్నొల్లి రెండు ఫోర్లు బాదగా.. ప్రసిధ్ బౌలింగ్‌లో యాన్సెస్ సిక్సర్‌తో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పాడు. ప్రసిధ్ విసిరిన షార్ట్ పిచ్ బంతిని గ్జావియర్ బార్ట్‌లెట్ (11 నాటౌట్) స్టాండ్స్‌లోకి గుజరాత్ ఆశలపై నీళ్లు చల్లాడు. చివరి ఓవర్లో 2 పరుగులు అవసరమవ్వగా.. బౌండరీతో పంజాబ్‌కు 3 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు కూపర్. గిల్, బట్లర్ మెరిసినా.. గుజరాత్ టైటాన్స్ శుభారంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(13), శుభ్‌మన్ గిల్(39)లు రాణించినా.. సొంత మైదానంలో పంజాబ్ కింగ్స్ బౌలర్ల ధాటికి గుజరాత్ మిడిలార్డర్ తేలిపోయింది. సాయిని ఔట్ చేసిన యాన్సెన్ తొలి బ్రేకివ్వగా.. జోస్ బట్లర్(38)తో కలిసి గిల్ ఆదుకునే ప్రయత్నం చేశాడు. కానీ, చాహల్ ఓవర్లో అతడు కొన్నొల్లి చేతికి చిక్కడంతో వీరి భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం గ్లెన్ ఫిలిప్స్(25) మెరుపు బ్యాటింగ్‌తో అలరించి స్కోర్‌బోర్డును ఉరికించాడు. అయితే.. విజయ్‌కుమార్ ఓవర్లో అతడు అర్షదీప్ చేతికి చిక్కగా.. కాసేపటికే చాహల్ బౌలింగ్‌లో సిక్సర్‌కు యత్నించిన బట్లర్ బౌండరీ లైన్ వద్ద బార్ట్‌లెట్ పైకెగిరి క్యాచ్ అందుకోవడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత పంజాబ్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా బంతులు సంధించగా వాసింగ్టన్ సుందర్(18), షారుక్ ఖాన్(4), రాహుల్ తెవాటియా (11నాటౌట్)లు బౌండరీలు కొట్టేందుకు ఇబ్బంది పడ్డారు. చివరి ఓవర్లో అర్షదీప్ వైడ్స్ వేయడంతో గుజరాత్ 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేయగలిగింది.





## కూపర్ వల్లే గెలిచాం: శ్రేయస్ అయ్యర్

కూపర్ కానల్లీ అసాధారణ బ్యాటింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు కూపర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముల్లాన్‌పూర్ వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై గట్టెక్కింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. అజేయ హాఫ్ సెంచరీతో పంజాబ్ విజయంలో కీలక పాత్ర పోషించిన కూపర్ కానల్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ తనను ఆకట్టుకుందని, ముఖ్యంగా తన అటాకింగ్ ఫీల్డ్ సెటప్ చూసి షాకయ్యానని తెలిపాడు. 'నా చేతి గాయం బాగానే ఉంది. ఈ గాయానికి దిష్టి తగలకూడదని కోరుకుంటున్నా. కూపర్ కానల్లీ అద్భుతంగా ఆడాడు. ముఖ్యంగా రషీద్ ఖాన్ బౌలింగ్‌లో అతను ఆడిన షాట్లు అమోఘం. డ్రెస్సింగ్ రూమ్ లోపల నా చేతి గాయానికి ఐస్ పెట్టుకునేలోపే.. మేం వరుసగా వికెట్లు కోల్పోయాం. ఐపీఎల్‌లో ఇలా జరగడం సహజమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉండాలి. కూపర్ అదే చేశాడు. చాలా ప్రశాంతంగా తన ఆటను తాను ఆడాడు. ఈ మ్యాచ్ మూడో ఓవర్ తర్వాతే వికెట్ స్లోగా ఉందని మాకు అర్థమైంది. అర్షదీప్ సింగ్ వచ్చి బంతి కాస్త ఆగి వస్తోందని చెప్పాడు. అందుకే మేం బంతిని వీలైనంత త్వరగా పాతబడేలా చేయడానికి ప్రయత్నించాం. విజయ్‌కుమార్ వైశాక్ గత సీజన్ ఫామ్‌ను ఇక్కడా కొనసాగిస్తున్నాడు. అతను బిగ్ మ్యాచ్ ప్లేయర్. నా బ్యాటింగ్ సమయంలో షార్ట్ లెగ్ ఫీల్డర్‌ను చూసి ఆశ్చర్యపోయాను. నేను ఇంతకుముందు ఎప్పుడూ ఇలా షార్ట్ లెగ్ ఫీల్డర్‌ను పెట్టడం చూడలేదు. ఈ విషయాన్ని శుభ్‌మన్ గిల్‌తో కూడా చెప్పాను. కెప్టెన్లు ఇలా అటాకింగ్ ఫీల్డింగ్ సెట్ చేయడం బాగుంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

## వర్షం వల్లే పంజాబ్ గెలిచింది: గిల్



లోయరార్డర్ బ్యాటర్ల స్లో బ్యాటింగ్ తమ విజయవకాశాలను దెబ్బతీసిందని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఆఖరి ఐదు ఓవర్లలో వేగంగా పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ ఓడినా.. తమ పోరాట పటిమతో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. 175180 పరుగులు చేసి ఉంటే విజయం దక్కేదని అభిప్రాయపడ్డాడు. పిచ్ స్లోగా ఉండటంతో చివరి ఓవర్లలో బ్యాటింగ్ చేయడం కష్టమైందన్నాడు. వర్షం కారణంగా పంజాబ్ కింగ్స్‌కు బ్యాటింగ్ సులువైందని తెలిపాడు. చిరు జల్లులతో బంతి తడిచి బ్యాట్ పైకి ముద్దుగా వచ్చిందన్నాడు.



# ‘కథనార్’ ట్రైలర్ విడుదల


గోకులం మూవీస్ బ్యానర్ మీద గోకులం గోపాలన్ నిర్మాతగా రొజిన్ థామస్ తెరకెక్కించిన చిత్రం ‘కథనార్’. ఈ సినిమాలో జయసూర్య, అనుష్క శెట్టి, ప్రభుదేవా, సనూప్ సాన్ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. ‘విజ్ఞానం యొక్క రూపం మూలం ఎలా ఉన్నా కూడా.. కాంతూర్ శాలయలో దాన్ని ఆహ్వానిస్తారు.. ఇంద్రజాలాన్ని నేను నమ్మను.. అవగాహనతో రహస్య మార్గాలలో వాళ్లు దాన్ని పరిశోధిస్తున్నారు.. ఎవరి ఊహకి అందని.. అందరూ ఆశ్చర్యంతో చూసే ఒక మాయా జాలం.. మన ఆత్మతో కలిసి మన జ్ఞాపకాలతో ఐక్యం కాబోయే ఒక సంఘటన.. చేర మహారాజుకి కుంచమున్ తరుపున శుభాకాంక్షలు’.. ‘చూసినది విన్నది ఏదీ రాదు.. వచ్చేది ఒక్కటే.. ఆపత్కాలంలో వచ్చే మహా మనిషి అగ్ని ఒక్కటే’.. ‘కరం కలిస్తే ఆప్యాయిత.. కరం వెడిస్తే నాశనమే బలం’.. ‘ఒక శరీరాన్ని అదుపు చేసే ఎక్కువ శక్తిని మీరు నియంత్రించగలిగారు.. ఎలాగా?’.. ‘మేం చెప్పేది నమ్మండి. వేనాడు ఆపదలో ఉంది’.. ‘మాయ.. ప్రపంచమే మాయ’ అంటూ సాగిన డైలాగ్స్‌తో ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఇక ఈ ట్రైలర్‌లో జయసూర్య, అనుష్క శెట్టి, ప్రభుదేవా, సనూప్ సాన్, శాండీ, దేవిక, నితీష్ భరద్వాజ్, వినీత్, హరీష్ ఉత్తమన్, శ్రీకాంత్ మురళి, కులప్రీత్ యాదవ్‌లను చూపించిన తీరు, ఒక్కో పాత్ర, వారి లుక్‌ను రివీల్ చేసిన తీరు అద్భుతంగా ఉంది. ఇక ఇందులోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందనిపిస్తోంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ఇండియన్ సినీ లవర్స్‌కి నెవ్వర్ బిఫోర్ అనిపించేలా సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి ఆర్ రామానంద్, రోజిన్ థామస్ రైటర్స్‌గా పని చేశారు. ఈ సినిమాకి నీల్ డి కున్హా కెమెరామెన్‌గా, రాహుల్ సుబ్రహ్మణ్యన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్‌లను ప్రకటించనున్నారు.



# ఆద్యంతం వినోదభరితంగా ‘రాకాస’

## ఏప్రిల్ 3న రిలీజ్‌కు రెడీ

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల నిర్మించిన చిత్రం ‘రాకాస’. మానస శర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్, పాటలు ఇలా అన్నీ కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఈ మూవీని ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలోనే సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. ‘జీ స్టూడియోతో, దివ్యతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. యూట్యూబ్‌లో ‘మ్యాడ్ హౌస్’ అని ఓ సిరీస్ చేశాం. ఆ టైంలో మానస గారి డైలాగ్స్ మొదటగా విన్నాను. ఆ తరువాత మానస గారిని చూశాను. ఆమె తక్కువ మాట్లాడుతుంది. కానీ చాలా ఆలోచిస్తుంటుంది. 24 గంటలు సినిమా గురించి, కథ గురించే ఆలోచిస్తుంటుంది. మానస ఇంకా ఇంకా చాలా ఎత్తుకు వెళ్తుంది. మానస గారు, మహేష్ గారు, యదు వంశీ గారి వంటి వారిని ఇంట్రడ్యూస్ చేయడం నాకు గర్వంగా అనిపిస్తుంది. ‘కమిటీ కుర్రోళ్లు’ చేస్తున్నప్పుడు 11, 15 మంది కొత్త వాళ్లతో చేయడం ఎందుకు అన్నారు?.. ‘రాకాస’ టైంలో ఇలాంటివి ఎందుకు ‘కమిటీ కుర్రోళ్లు’ లాంటి సినిమాలు చేసుకోవచ్చు కదా అని అన్నారు.. ‘బరి’ చేస్తుంటే.. ఫ్యామిలీ మెంబర్స్‌తో ఎందుకు? అని అంటున్నారు.. ఇలా అనే వాళ్లు అంటూనే ఉంటారు.. నాకు నచ్చింది నేను చేస్తూనే ఉంటాను. నేను నా ప్రతీ సినిమాతో కొత్త విషయాల్ని నేర్చుకుంటూనే ఉంటాను. నాకు కొణిదెల ఫ్యామిలీ, పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ రెండూ సమానమే. నా మీద నమ్మకం పెట్టుకుని, నాకు ఫ్రీడం ఇచ్చిన నా తల్లిదండ్రులకు థాంక్స్. రమేష్ గారు మొదటి నుంచి మాకెంతో సపోర్ట్ చేస్తూ ఉన్నారు. అనుదీప్ గారికి అద్భుతమైన మ్యూజిక్ టాలెంట్ ఉంది. రాజు గారి విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. విజయ్ మాస్టర్ గారిని సెట్లో చూస్తే మా నాన్న గారిని చూసినట్టే అనిపిస్తుంది. అన్వర్ అలీ గారు కేవలం ఎడిటర్‌గా కాకుండా అన్ని బాధ్యతల్ని చూసుకుంటారు. నాన్న గారి వల్ల నాకెంతో మంది పరిచయమయ్యారు. అందులో గెటప్ శ్రీను ఒకరు. ఆయన నన్నెంతో జాగ్రత్తగా చూసుకుంటారు. నయన్‌లో ఓ ప్రత్యేకత ఉంది. ఆమె చాలా మంచి వ్యక్తి. సంగీత్ షైనింగ్ స్టార్. ‘రాకాస’ చిత్ర విజయంలో సంగీత్‌కి సింహభాగం దక్కుతుంది. మేం నిజాయితీతో వంద శాతం కష్టపడి ఓ మంచి సినిమాని చేశాం. మా పింక్ ఎలిఫెంట్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికి సొంతిల్లు, కారు ఉండాలి. ఫ్యామిలీతో ట్రిప్స్‌కి వెళ్తుండాలి. అదే నా లక్ష్యం. ఏప్రిల్ 3న రాబోతోన్న ‘రాకాస’ ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది’ అని అన్నారు.



# రామాయణ టీజర్‌కు సెన్సార్ కంప్లీట్

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం ‘రామాయణ’. దాదాపు రూ.3000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి ‘రామ’ పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ‘రామ’ టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ (‘U’) రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు.



# వంశీపైడిపల్లి, సల్మాన్‌ఖాన్ సినిమాలో నయనతార

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరో భారీ క్రేజీ కాంబినేషన్ సెట్ అయింది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా పరిచయం చేశారు మేకర్స్. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణ సంస్థకు ఇది 63వ చిత్రం కావడం విశేషం. ఈ అప్‌డేట్‌ను వెల్లడిస్తూ.. SVC63 ప్రాజెక్ట్‌లోకి ది క్వీన్ అడుగుపెట్టింది.. ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లోకి నయనతారను ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చిత్ర బృందం రాసుకొచ్చింది.

Printed and Published by Editor MD ZAKRIA, on behalf of QSS PUBLICATION(Owner: Abdul Sattar), Printed at New Bharath Printers, Main Road, Ramanthapur, Hyderabad-13. Published at Indira Nagar, Ramanthapur, Hyderabad-500013. RNI NO : APTEL/2013/54511.